ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మంగళవారం- 25 నవంబరు - 2025

SPECIAL





# ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు

**ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెబుతుంది**

**ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా**

**ప్రధాని మోదీ - అయోధ్యలో ధ్వజారోహణ**



లక్నో: 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైందని, శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో బాలరాముడి ఆలయ శిఖరంపై జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం ప్రసంగించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు.. కోట్లాది మంది కల సాకారమైందన్నారు. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించిందన్నారు.. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నానన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందన్నారు.. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం అని అన్నారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక అని తెలిపారు. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుందన్నారు. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని పేర్కొన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. జైశ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెబుతుందన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడన్నారు. . ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడన్నారు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు అని, ఇది మన డీఎన్ఏలోనే ఉందన్నారు. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉందన్నారు. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలని, మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని వ్యాఖ్యానించారు.

